## మూడు గంటలు.. గాల్లోనే ప్రాణాలు..!

హైదరాబాద్ సిటీబ్యూరో/బేగంపేట మార్చి 1 (నమస్తే తెలంగాణ) : ల్యాండింగ్ సమయంలో హైడ్రాలిక్ వీల్స్ పూర్తిగా తెరుచుకోకపోవడంతో ఓ విమానం దాదాపు మూడు గంటలు గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఎట్టకేలకు విమానాన్ని సురక్షితంగా కిందికి దించడంతో ఉత్కంఠకు తెరపడింది. బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో శుక్రవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, ఏవియేషన్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... హకీంపేట్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన వాయుసేన విమానంలో దుండిగల్ ఎయిర్‌పోర్ట్‌లో శిక్షణ పొందుతున్న 14 మంది విద్యార్థులను శిక్షణ నిమిత్తం తీసుకెళ్లారు. మధ్యాహ్నం ల్యాండింగ్ చేసే సమయంలో హైడ్రాలిక్ వీల్స్ తెరుచుకోలేదు. బేగంపేట ఎయిర్‌పోర్టులో దించేందుకు అధికారుల అనుమతి కోరారు. విమానంలో ఇంధనం నిండుగా ఉండటంతో ల్యాండింగ్ చేస్తే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని, మొత్తం ఇంధనం అయిపోయే వరకు గాల్లోనే చక్కర్లు కొట్టాలని అధికారులు పైలట్‌కు సూచించారు. దీంతో దాదాపు మూడు గంటలు విమానాన్ని ఆకాశంలోనే తిప్పారు. అనంతరం సగం తెరుచుకున్న వీల్స్‌తోనే బేగంపేట విమానాశ్రయంలో సురక్షితంగా దించారు.

### టీఎస్‌పీఎస్సీ సభ్యుడిగా అమీర్ ఉల్లా ఖాన్ బాధ్యతలు

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ) : ఇండియన్ పోస్టల్ సర్వీస్‌లో పని చేసి పదవీవిరమణ చేసిన అమీర్ ఉల్లాఖాన్ టీఎస్‌పీఎస్సీ నూతన సభ్యుడిగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

## కరీంనగర్‌లో నీటికి కటకట

*కరీంనగర్ గొంతెండుతున్నది. గత మూడేండ్లలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే పలు డివిజన్లలో నీటి కటకట మొదలైంది. ఎల్‌ఎండీలో నీటిమట్టం తగ్గిపోతే, సిరిసిల్లలోని మధ్యమానేరు నుంచి నీటిని తరలించి నగరానికి సరఫరా చేస్తుంటారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ అలాంటి ఏర్పాట్లు ఏమీ చేయకపోవడంతో గత నెల నుంచే 17, 22, 38, 39, 56వ డివిజన్లలో నీటి కటకట మొదలైంది. ఫలితంగా రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. 22వ డివిజన్‌లోని పలు కాలనీలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఇప్పుడే ఇలా వుంటే నడి వేసవిలో ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. – కరీంనగర్ కార్పొరేషన్*

# పీఎం ఫసల్ బీమాలోకి తెలంగాణ

- **వచ్చే పంట కాలం నుంచి అమలు**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పీఎంఎఫ్‌బీవై సీఈవో భేటీ**

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ): కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని పంటల బీమా పథకం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)లో రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చేరింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పీఎంఎఫ్‌బీవై సీఈవో, కేంద్ర సంయుక్త కార్యదర్శి రితేశ్‌హన్ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పీఎంఎఫ్‌బీవైలో 2016 నుంచి 2020 వరకు తెలంగాణ కొనసాగిన విషయం, ఆ తర్వాత నాటి ప్రభుత్వం దాని నుంచి ఉపసంహరించుకున్న తీరుపై చర్చ జరిగింది. పీఎంఎఫ్‌బీవైలోకి రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చేరడంతో వచ్చే పంట కాలం నుంచి తెలంగాణ రైతులు పంటల బీమా పొందనున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు దన్నుగా నిలుస్తూ సాగు రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో రైతు కేంద్రిత విధానాల అమలుకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పీఎంఎఫ్‌బీవైతో రైతులకు ప్రయోజనం కలుగుతుందని, పంటలు నష్టపోయినప్పుడు సకాలంలోనే పరిహారం అందుతుందని రితేశ్‌హన్ తెలియజేశారు. సమావేశంలో ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ): నలుగురు ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ ఎస్పీగా ఉన్న పాటిల్ సంగ్రామ్ సింగ్ గణపతిరావును డీజీపీ ఆఫీసులో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. రామగుండం డీసీపీగా పనిచేస్తున్న కేకన్ సుధీర్ రామ్‌నాథ్‌ను మహబూబాబాద్ ఎస్పీగా నియమించారు. గవర్నర్ ఏడీసీ ఆకాంక్ష్ యాదవ్‌ను సెంట్రల్ జోన్ డీసీపీగా బదిలీ చేశారు. భూపాలపల్లి ఓఎస్డీ అశోక్‌కుమార్‌ను రామగుండం డీసీపీగా బదిలీ చేశారు.

## ఒకేసారి మూడు ఉద్యోగాలకు ఎంపిక

కందుకూరు, మార్చి 1: ఇటీవల వెల్లడించిన గురుకుల పరీక్షల్లో కందుకూరు మండలం నేదునూరు గ్రామానికి చెంది న మహమ్మద్ అర్ఫా ఏకంగా మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. గురుకుల బోర్డు ప్రకటించిన ఫలితాల్లో డిగ్రీ మ్యాథ్స్ లెక్చరర్, జూనియర్ లెక్చరర్‌తోపాటు టీజీటీగానూ ఎంపికయ్యారు.

### లైబ్రేరియన్ల పోస్టుల భర్తీకి 5న సర్టిఫికెట్ల పరిశీలన

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యాశాఖలో 71 లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి ఈ నెల 5న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. ఇందుకు సంబంధించిన తాత్కాలిక తుది జాబితాలను టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. వివరాలకు టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.

# స్పెషల్ బీఈడీ, డీఎడ్ అర్హతతో ఎస్‌ఈ టీచర్ల భర్తీ

- **తొలిసారిగా చేపట్టనున్న నియామకాలు**
- **జీవో జారీచేసిన సర్కారు**

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో తొలిసారిగా స్పెషల్ ఎడ్యుకేషన్ (ఎస్‌ఈ) టీచర్ పోస్టుల భర్తీ విధానాన్ని ప్రభుత్వం ప్రకటించింది. స్పెషల్ ఎడ్యుకేషన్ బీఈడీ, డీఎడ్ అర్హులైన వారితో ఈ పోస్టులను భర్తీచేయనున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం శుక్రవారం జీవో 4 జారీ చేశారు. ఈ పోస్టుల నియామక విధానం.. అర్హతలు వంటి వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో 220 స్కూల్ అసిస్టెంట్ (ఎస్‌ఏ) , 796 సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టులను భర్తీచేయడానికి డీఎస్సీ –24 నోటిఫికేషన్‌ను గురువారం విడుదల చేసిన విషయం తెలిసిందే. స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులను ఎస్‌ఏ (ఎస్‌ఈ)గా.. సెకండరీ గ్రేడ్ టీచర్, స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులను (ఎస్జీటీ) ఎస్‌ఈ పోస్టులుగా పరిగణిస్తారు. ఈ పోస్టుల భర్తీకి కూడా సీటెట్ లేదా టెట్ క్వాలిఫై కావాల్సి ఉంటుంది. ఎస్‌ఏ పోస్టులకు టెట్ పేపర్ –2, ఎస్జీటీ పోస్టులకు టెట్ పేపర్ –1లో అర్హత సాధించాలి. మొత్తం 160 ప్రశ్నలకు 80 మార్కులతో పరీక్ష నిర్వహిస్తారు. టెట్‌కు 20 మార్కుల వెయిటేజీ ఉంటుంది.

**పరీక్షా విధానం**

| సబ్జెక్టు | ప్రశ్నలు | మార్కులు |
|---|---|---|
| జనరల్ స్టడీస్ అండ్ కరెంట్ అఫైర్స్ | 22 | 11 |
| ప్రాస్పెక్టివ్స్ ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ | 06 | 03 |
| మెథడాలజీ ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ | 16 | 08 |
| సైకాలజీ విత్ సీడబ్ల్యూఎస్ఎన్ | 16 | 08 |
| క్యాటగిరీ ఆఫ్ డిజబిలిటీ స్పెషలైజేషన్ | 100 | 50 |
| మొత్తం | 160 | 80 |

# ఇంటర్ పేపర్ లీకేజీకి ప్రయత్నం

- **రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన ఇద్దరు అధ్యాపకులు**
- **సస్పెండ్ చేసిన అధికారులు.. కామారెడ్డి జిల్లాలో ఘటన**
- **పరీక్షల నిర్వహణపై కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ సమీక్ష**

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ) : సజావుగా జరుగుతున్న ఇంటర్ వార్షిక పరీక్షల్లో పేపర్ లీకేజీ ప్రయత్నం కలకలంరేపింది. ఏకంగా అధ్యాపకులు, సిబ్బంది పేపర్ లీకేజీకి ప్రయత్నించి పట్టుబడ్డారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ పరీక్షాకేంద్రంలో ఇద్దరు లెక్చరర్లు పేపర్ లీకేజీకి ప్రయత్నించి పోలీసులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికారు. ఈ ఘటనపై పోలీసు విచారణ చేపట్టారు. శాఖాపరమైన చర్యల్లో భాగంగా ఆ లెక్చరర్లను సస్పెండ్ చేశారు.

**అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు : సీఎస్**

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో అవకతవకలకు పాల్పడేవారు ఎంత పెద్దస్థాయిలో ఉన్నా కఠిన చర్యలు తప్పవని సీఎస్ శాంతికుమారి హెచ్చరించారు. ఇంటర్, పదోతరగతి పరీక్షల నిర్వహణ, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై శుక్రవారం జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్పీలతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే చర్యలను సహించేది లేదని సీఎస్ స్పష్టం చేశారు. ఇంటర్ పరీక్షా పేపర్ లీకేజీకై ప్రయత్నించిన పలువురు అధ్యాపకులు, సిబ్బందిని అరెస్టు చేయడమే కాకుండా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని తెలిపారు.

**నాలుగు మాల్‌ప్రాక్టీస్ కేసులు**

శుక్రవారం ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు ఇంగ్లిష్ పేపర్ –1కు పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో కరీంనగర్‌లో మూడు, నిజామాబాద్‌లో ఒకటి చొప్పున మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి.

## ఏసీబీకి చిక్కిన విద్యుత్తు ఉద్యోగి

ఉప్పల్, మార్చి 1: హబ్సిగూడ టీఎస్ఎస్‌పీడీసీఎల్‌లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న విజయసింహరెడ్డి శుక్రవారం లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నాచారం ఏడీఈ కార్యాలయంలో పనిచేస్తున్న భరత్‌కు సంబంధించిన వేతనం బిల్లు విడుదల కోసం లంచం డిమాండ్ చేసినట్టు వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు విజయసింహరెడ్డి రూ.35 వేలు తీసుకుంటుండగా పట్టుకొని, నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అరెస్టు చేసి, నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.

## రైలులో ఆభరణాల చోరీ.. ముగ్గురు మహిళలు అరెస్టు

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ): రైలులో ప్రయాణికుల ఆభరణాల చోరీకి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర మహిళా ముఠా చిక్కింది. మహారాష్ట్రకు చెందిన ముగ్గురు మహిళలతో కూడిన ఈ ముఠాను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.5 లక్షల విలువైన 78 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ క్రైమ్‌టీమ్ బీ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో రేణుకాయాదవ్ (ఏ1), అనుదేవ్ (ఏ2), సీతాబాయి (ఏ3)ని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముగ్గురు నిందితులు మహారాష్ట్రలోని షోలాపూర్‌కు చెందినవారిగా గుర్తించారు.

## విద్యా - ఉద్యోగ సమాచారం

### ఐదు నిమిషాలు ఆలస్యమైనా ఓకే

- **ఇంటర్ పరీక్షల్లో నిమిషం నిబంధన సడలింపు**

**నమస్తే ఎఫెక్ట్**

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ) : ఇంటర్ వార్షిక పరీక్షల్లో నిమిషం నిబంధనను బోర్డు సడలించింది. పరీక్ష ప్రారంభానికి అంటే ఉదయం 9 గంటలకు... ఆ తర్వాత 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులనూ అనుమతించనున్నట్టు తెలిపింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకొని, విద్యార్థులకు వెసులుబాటు కల్పించింది. నిమిషం నిబంధన కారణంగా అనేకమంది విద్యార్థులు పరీక్షలు రాయలేకపోతున్నారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో పరీక్ష రాయని ఓ విద్యార్థి మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే.

### 'నిమిషం నిబంధన'ను ఎత్తేయాలి

కొల్లాపూర్, మార్చి 1: ఇంటర్ పరీక్షల్లో ప్రవేశపెట్టిన నిమిషం నిబంధనను ఎత్తేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలోని గాయత్రి కళాశాల సెంటర్‌లో శుక్రవారం ఫస్టియర్ ఇంగ్లిష్ పరీక్ష రాసిన దాదాపు 120 మంది విద్యార్థులతో కలిసి బీఆర్‌ఎస్‌వీ, పాలమూరు యూనివర్సిటీ స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

### కోర్టు ఉత్తర్వులతో మాకు న్యాయం చేయండి

- **ప్రజావాణిలో 2008-డీఎస్సీ అభ్యర్థుల దరఖాస్తులు**

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ): 'పదిహేనేండ్లుగా ఎదురు చూస్తున్నాం. ఇప్పటికైనా కోర్టు ఉత్తర్వులు అమలు చేసి న్యాయం చేయండి' అని డీఎస్సీ–2008 బాధితులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ప్రజాభవన్‌లో శుక్రవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పలువురు అభ్యర్థులు దరఖాస్తులు అందజేశారు. ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడికి తరలివచ్చిన 100 మంది డీఎస్సీ–2008 అభ్యర్థులతో చిన్నారెడ్డి ప్రత్యేకంగా చర్చించారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### బీసీ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ నిధులివ్వాలి: ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ): బీసీ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ మంజూరై విదేశాల్లో ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు వెంటనే నిధులు విడుదల చేయాలని ఎంపీ ఆర్ కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ప్రజాభవన్‌లో శుక్రవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ చిన్నారెడ్డిని కలిసి వివిధ అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. విదేశీ విద్య స్కాలర్‌షిప్ సంఖ్యను 300 నుంచి కనీసం 1,000 మందికి పెంచాలని కోరారు.

### క్రమబద్ధీకరణలో అక్రమాలపై విజిలెన్స్ ఆరా

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ) : కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణలో అక్రమాలు జరిగాయన్న ఫిర్యాదుపై రాష్ట్ర విజిలెన్స్ కమిషన్ 'ఆరా' తీసింది. ఈ అంశంపై అందిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ విభాగం తగు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంకు లేఖ రాసింది. రాష్ట్రంలోని పాలిటెక్నిక్, డిగ్రీ, జూనియర్ కాంట్రాక్ట్ లెక్చరర్లను గత కేసీఆర్ ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. అయితే, క్రమబద్ధీకరణలో లోపాలున్నాయని, అక్రమాలు జరిగాయని కొంతమంది నిరుద్యోగులు ఫిర్యాదుచేశారు.

### 'యాడెక్స్'తో సరికొత్త ఆవిష్కరణలు

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 1 (నమస్తే తెలంగాణ): వ్యవసాయ రంగంలో సరికొత్త ఆవిష్కరణలు చేపట్టేందుకు అవసరమైన డాటా బేస్‌ను ఐటీ శాఖ ప్రత్యేక పోర్టల్‌లో ఉంచింది. ఆ శాఖ పరిధిలోని ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ ఆధ్వర్యంలో అగ్రికల్చర్ డాటా ఎక్స్ఛేంజ్ (యాడెక్స్) పేరుతో(https://adex.org.in/) దీన్ని ఏర్పాటు చేశారు. ఈ డేటాను వినియోగించుకుని స్టార్టప్ కంపెనీలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కార మార్గాలు చూపేందుకు అవకాశం ఉంటుందని ఐటీ అధికారులు తెలిపారు.

### బీఆర్‌ఎస్‌కు ఎంపీ బీబీ పాటిల్ రాజీనామా

జహీరాబాద్, మార్చి 1 : బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వానికి జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ శుక్రవారం రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు ఆయన లేఖ రాశారు. ఎంపీ బీబీ పాటిల్ 2014, 2018 పార్లమెంట్ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు జహీరాబాద్ నుంచి బీఆర్‌ఎస్ తరపున పోటీచేసి ఎంపీగా గెలుపొందారు.

### డ్రైనేజీ పైపులైన్‌లోకి దిగి ముగ్గురు కూలీలు మృతి

కార్వాన్, మార్చి 1 (నమస్తే తెలంగాణ): కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్‌లోకి పనుల నిమిత్తం దిగిన ముగ్గురు కూలీలు విషవాయువుల బారిన పడి మృత్యువాత పడ్డారు. మూడు కుటుంబాలలో విషాదాన్ని నింపిన ఘటన హైదరాబాద్ కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలోచోటుచేసుకొన్నది. వివరాల్లోకెళ్తే.. నారాయణఖేడ్‌కు చెందిన హన్మంత్(40), వనపర్తి జిల్లా తిప్పడం గ్రామానికి చెందిన శ్రీను(40) కార్వాన్‌లో నివాసముంటున్నారు. రాములు (50) చంపాపేట్‌లో ఉంటున్నాడు. ఈ ముగ్గురు జియగూడలో పైపులైన్ల పనుల నేపథ్యంలో సదరు కాంట్రాక్టర్ వద్ద రోజు వారీ కూలీలుగా పనిచేస్తున్నారు. పురానాపూల్ నుంచి జియగూడకు వెళ్లే 100 ఫీట్ల రోడ్డుకు అనుకొని నూతనంగా భారీ పరిమాణంతో సీవరేజ్ పైపులైన్ల నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో జియాగూడ హనుమాన్ ఆలయం సమీపంలో మ్యాన్‌హోల్ దగ్గర పైపులైన్ వద్ద పాత కనెక్షన్ మూసివేస్తున్న రాములు విషవాయువులు పీల్చుకొని అపస్మారక స్థితిలోకి చేరుకొన్నాడు. దీనిని గమనించి వెంటనే హన్మంతు, శ్రీనులు అతనిని బయటకు తీసేందుకు లోనికి దిగారు. ఆ ఇద్దరు కూడా అందులోనే చిక్కుకుపోయారు. హన్మంత్, శ్రీను విషవాయువుల ధాటికి అపస్మారక స్థితిలోకి చేరి తుదిశ్వాస విడిచారు. రాములు ఉస్మానియా దవాఖానలో చికిత్స పొందుతూ మరణించాడు. మృతుల బంధువులు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని, తమకు న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు. జలమండలి అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంపై కారణంగానే కూలీలు మృతిచెందారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**టెండర్ ప్రకటన నం.61/2024**
**తేది: 01-03-2024**
**స్టోర్స్ ఐటమ్‌ల సరఫరా**

**ఇ–ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

దిగువ టెండర్లు ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయబడినవి. టెండరుదార్లు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించి, వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాల్సిందిగా కోరబడుతున్నారు. టెండరు వివరణ, పరిమాణం, బయానా, SDను వెబ్‌సైట్‌లో చూడవచ్చును.మాన్యువల్‌గా దాఖలు చేసిన ఆఫర్లు అంగీకరించబడవని గమనించగలరు. పోస్టు ద్వారా పంపిన ఆఫర్లు పరిశీలించబడవు. **టెండరు ముగింపు సమయం టెండరు గడువు తేదీన 14.30 గం.లు.** ''అన్ని దేశీయ ఆఫర్ల కొరకు EMD, **www.ireps.gov.in**లో లభించే విధంగా ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే అంగీకరించబడతాయి.

| టెండర్ నం. | సంక్షిప్త వివరణ |
|---|---|
| 30.23.3695B | POH కిట్ |
| LH245130A | ఎయిర్ డ్రైయర్–ట్విన్ టవర్ హీట్ లెస్ |
| 85.23.1518 | సిలిండ్రికల్ రోలర్ బేరింగ్ |
| 38.24.2039 | మూవబుల్ ప్లేట్ |
| 38.24.2037 | వెడ్జి షూ కంప్లీట్ |
| 77.24.1017 | పెయిడ్ ఎనామిల్ స్మోక్ గ్రే |
| 67.24.5001 | సరఫరా, స్థాపన & పని చేయించుట |
| 30.24.3511 | బ్యాటరీ బాక్స్ కంప్లీట్ |
| 65.24.5001 | సరఫరా, స్థాపన, పరీక్షించుట |
| LH245388 | కరెంట్ ఇన్సులేటెడ్ సిలిండ్రి కల్ రోలర్ |
| 30.24.3505 | 32MM ఇన్‌లెట్ & అవుట్ లెట్ డ్యూయల్ ఫ్లష్ వాల్వ్ |
| 67.24.5002 | సరఫరా, స్థాపన & పని చేయించుట |
| 60.23.5156 | PSC స్లీపర్స్ ఐసోలేటెడ్ సరఫరా |
| 16.24.1274 | HHP కొరకు 3 ఇయర్లీ ఓవర్ హాలింగ్ కిట్ |
| 67.24.5005 | సరఫరా, స్థాపన, పరీక్షించుట, పని చేయించుట |
| 29.23.1356 | లేబీరింత్ & బేరింగ్ క్యాప్ డ్రైవింగ్ సెట్ |
| 38.24.2366 | న్యూ డోర్ వే స్టిఫెనింగ్ |
| 82.24.0834A | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.65223) |
| 82.24.0786 | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.65235) |
| 82.24.0004 | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.10127) |
| 82.24.4976 | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.10123) |
| 82.24.1449 | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.10062) |
| 82.24.1466 | (Ph.No.10088) ఇన్సూలిన్ డెగ్లూడెక్ 100IU/' |
| 82.24.4177 | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.25129) |
| 82.24.0629 | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.31280) |
| 82.24.2558 | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.25115) |
| 82.24.4612 | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.25146) |
| 82.24.0235 | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.25158) |
| 82.24.4192 | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.32094) |
| 82.24.0560A | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.15032) |
| 82.24.0557 | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.65023) |
| 82.24.0237 | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.25160) |
| 82.24.0516 | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.25163) |
| 82.24.0089A | జోనల్ రేట్ కాంట్రాక్ట్ సరఫరా (Ph.No.25106) |
| 29.24.1246A | E-70 బ్రేక్ కంట్రోల్ యూనిట్ కొరకు కిట్స్ సెట్ |
| 45.24.1092 | యూనివర్సల్ టైప్ రెక్టిఫైర్ –కం–రెగ్యులేటింగ్ |
| 30.23.3695B | POH కిట్ |
| LH245130A | ఎయిర్ డ్రైయర్–ట్విన్ టవర్ హీట్‌లెస్–జనరేటింగ్ |
| 85.23.1518 | సిలిండ్రికల్ రోలర్ బేరింగ్ |
| 38.24.2039 | మూవబుల్ ప్లేట్ |
| 38.24.2037 | వెడ్జ్ షూ కంప్లీట్ |
| 77.24.1017 | పెయిడ్ ఎనామిల్ స్మోక్ గ్రే |
| 67.24.5001 | సరఫరా, స్థాపన మరియు పనిచేయించుట |
| 30.24.3511 | బ్యాటరీ బాక్స్ కంప్లీట్ |
| 65.24.5001 | సరఫరా,స్థాపన,పరీక్షించుట |
| LH245388 | కరెంట్ ఇన్సులేటెడ్ సిలిండ్రికల్ రోలర్ |

**గమనిక: టెండరు తెరచు గడువు తేదీలు:** 11-03-2024న క్ర.సం.01, 13-03-2024న క్ర.సం.02, 14-03-2024న క్ర.సం.03, 15-03-2024న క్ర.సం.04 & 05, 18-03-2024న క్ర.సం.06, 19-03-2024న క్ర.సం.07, 20-03-2024న క్ర.సం.08, 21-03-2024న క్ర.సం.09 నుండి 11, 22-03-2024న క్ర.సం.12, 25-03-2024న క్ర.సం.13, 26-03-2024న క్ర.సం. 14 నుండి 17, 27-03-2024న క్ర.సం.18 నుండి 27, 01-04-2024న క్ర.సం.28 నుండి 34, క్ర.సం.35 & 36

**సవరణ**

టెండరు ప్రకటన నం. 60/2024 తేది:19-02-2024 టెండరు నం. 52.24.5001. గడువు తేది: 11-03-2024. సంక్షిప్త వివరణ.5 watt VHF డిజిటల్ వాకీ టాకీ కీపాడ్ లేకుండా మరియు డిస్‌ప్లే లేకుండా. గడువు తేదీని ప్రస్తుతమున్న దానికి బదులు 18-03-2024గా చదువు కోవలెను.
**పైన తెలిపిన టెండర్లతోపాటు రూ. 25 లక్షల** కంటే తక్కువ విలువ గల ఇతర టెండర్లు కూడా ఉన్నాయి. వివరాల కొరకు పై రైల్వే వెబ్‌సైట్ దర్శించగలరు.
**ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్, సికింద్రాబాద్**
PUB/0211

**టెండరు ప్రకటన టెండరు నం.లు 46-TRACK-23-24-Sr.DEE-M-HYB.**
PUB/0212

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తూ **Sr.DEE/M/HYB** వారు దిగువ టెండర్ల నిమిత్తం ఇ–టెండర్లు కోరుచున్నారు. **ముగింపు తేది: 26-03-2024, 15.00.** బిడ్డర్లు తమ ఒరిజినల్/రివైజ్డ్ బిడ్లను ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలరు. ఈ టెండరు నిమిత్తం మ్యాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు అలా అందిన ఏదైనా మ్యాన్యువల్ ఆఫరు తిరస్కరించబడుతుంది.

**1. పని వివరణ: టెండరు నం. 46-TRACK-23-24-Sr.DEE/M/HYB:** హైదరాబాద్ డివిజన్: 1) గద్వాల్: PQRS సైడింగ్ కల్పన–విద్యుత్ సౌకర్యాలు. 2) PF-5పై KCG వద్ద త్వరితగత నీటి సరఫరా సదుపాయం ఏర్పాటు – విద్యుత్ సౌకర్యాలు (IRPSM ID: 11.03.53.23.3.52.015). **సుమారు వ్యయం:** రూ.1,04,95,243.80, **బయానా:** రూ. 2,02,500/–, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **ముగింపు తేది:** 26–03–2024.

**వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in**

**టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీసు బోర్డు ఉంచు ప్రదేశం:** Sr.DEE/M/HYB కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్–500071.

**సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, హైదరాబాద్**

**ఓపెన్ ఇ-టెండరు ప్రకటన నం. NED/E.29/TrD/Tender/20/2023-24, NED/E.29/TrD/Tender/ 21/2023-24 & NED/E.29/TrD/Tender/22/2023-24 తేది: 29-02-2024**
PUB/0213

దిగువ పనుల కొరకు దిగువ సంతకందారుచే సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

**1. టెండరు నం.:** N/E.29/TrD/Tender/20/2023-24, **పనుల వివరణ:** నాందేడ్ డివిజన్‌లో RE, TM సైడింగ్స్, బల్లాస్ట్ సైడింగ్స్ మరియు లూప్ లైన్ల ద్వారా వదిలివేయబడిన సైడింగ్స్ కొరకు 25KV కన్వెన్షనల్ టైప్–రెగ్యులేటెడ్ OHEతో విద్యుదీకరణ. **పూర్తి చేయు కాలం:** 18 నెలలు, **సుమారు విలువ:** రూ. 6,47,01,460/–, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 4,73,500/–

**2. టెండరు నం.:** N/E.29/TrD/Tender/21/2023-24, **పనుల వివరణ:** నాందేడ్ డివిజన్‌లో ఇతర OHE మోడిఫికేషన్ పనులతో సహా MTDI, MLSU, TR, ADB & AWB స్టేషన్ యార్డ్‌ల వద్ద స్టేబ్లింగ్ లైన్లు, బల్లాస్ట్ సైడింగ్స్, TM సైడింగ్ లూప్ లైన్లు, పిట్ లైన్లు కొరకు 25KV కన్వెన్షనల్ టైప్–రెగ్యులేటెడ్ OHE ఏర్పాటు. **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **సుమారు విలువ:** రూ. 5,14,27,612/–, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 4,07,100/–

**3. టెండరు నం.:** N/E.29/TrD/Tender/22/2023-24, **పనుల వివరణ:** నాందేడ్ డివిజన్‌లో ట్రాక్ రెన్యూవల్ పనుల క్రింద వివిధ సెక్షన్లలో OHE బాండ్స్ రీప్లేస్‌మెంట్ మరియు ఇతర OHE మోడిఫికేషన్ పనులు. **పూర్తి చేయు కాలం:** 6 నెలలు, **సుమారు విలువ:** రూ. 39,40,178.64/–, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 78,800/–

**ముగింపు తేది:** 28–03–2024న 16.00గం.

**సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/TR/ నాందేడ్**
A0261

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.**



**SALAR JUNG MUSEUM, HYDERABAD**
**e-Publishing Notice**

e-Publishing Notice Tenders are in invited under e-publishing platformfor Sanitation Maintenance Services of floor area including toilets cleaning in Salar Jung Museum from 01/04/2024 to 31/03/2025.
Tenderers can download the tender schedules from procurement site i.e www.eprocure.gov.in/CPPP. Submission of tenders offline at Salar Jung Museum, Hyderabad.

| | | |
|---|---|---|
| Bid publish date | : | 02.03.2024, 10.00 AM |
| Bid Submission closing date | : | 18.03.2024, 3.00 PM |
| Bid opening Date | : | 18.03.2024, 3.30 PM |

Further details can be seen at **www.eprocure.gov.in/cppp.**
- Tender ID:2024_SJM_748079_1
Sd/- DIRECTOR



**భారత ప్రభుత్వం**
**ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా**
**హైదరాబాద్ సర్కిల్, హైదరాబాద్**

**O/o సూపరింటెండింగ్ ఆర్కియోలజిస్ట్, ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్,** కేంద్రీయ సదన్, IIవ బ్లాక్, IIIవ అంతస్తు, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్–500001 (TS), ఫోన్ నం. 040–24658124, 040–24651012

**ఇ–టెండర్లు కోరుతూ ప్రకటన**

దిగువ పనుల కొరకు CPWD/రాష్ట్ర ప్రభుత్వ PWD/రైల్వేలు/MES/ ASIతో నమోదైన కంపెనీ/ సంస్థ/ ఏజెన్సీ/ కాంట్రాక్టర్ నుండి సూపరింటెండింగ్ ఆర్కియోలజిస్ట్, ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్, హైదరాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున ఆన్‌లైన్ విధానం లో **''ఓపెన్ ఇ-టెండర్లు''** కోరుచున్నారు.

| క్ర. సం. | పని పేరు | అంచనా మొత్తం | బయానా మొత్తం | బిడ్ దాఖలుకు చివరి తేది |
|---|---|---|---|---|
| 1 | వేయి స్తంభాల దేవాలయం, హనుమకొండ వద్ద కళ్యాణ మండపం యొక్క స్మారకం. టెండరు ఐడి :2024_ASI_798258_1 | రూ. 22,58,500/- | రూ. 56,463/- | 05.03.2024; 06:50 గం. |
| 2 | వేయి స్తంభాల దేవాలయం, హనుమకొండ వద్ద కళ్యాణ మండపం యొక్క స్మారకం. టెండరు ఐడి :2024_ASI_798196_1 | రూ. 7,00,000/- | రూ. 17,500/- | 05.03.2024; 05:30 గం. |
| 3 | వేయి స్తంభాల దేవాలయం, హనుమకొండ వద్ద దీపాలంకరణ. టెండరు ఐడి :2024_ASI_798241_1 | రూ. 7,20,000/- | రూ. 18,000/- | 05.03.2024; 06:20 గం. |
| 4 | స్వయంభూ దేవాలయ సముదాయం, వరంగల్ ఫోర్ట్, వరంగల్ వద్ద ముఖద్వార దీపాలంకరణ ప్రారంభోత్సవం. టెండరు ఐడి :2024_ASI_798220_1 | రూ. 4,00,000/- | రూ. 10,000/- | 05.03.2024; 05:50 గం. |
| 5 | స్వయంభూ దేవాలయ సముదాయం, వరంగల్ ఫోర్ట్, వరంగల్ వద్ద ముఖద్వార దీపాలంకరణ ప్రారంభోత్సవం. టెండరు ఐడి :2024_ASI_798231_1 | రూ. 8,50,500/- | రూ. 21,263/- | 05.03.2024; 05:50 గం. |
| 6 | MW (SR)– జోగులాంబ గద్వాల్ జిల్లా, ఆలంపూర్, బాల బ్రహ్మ దేవాలయం లోపల ఎలక్ట్రికల్ మరమ్మతులు–2023–24– పని నిర్వహణ. టెండరు ఐడి :2024_ASI_797306_1 | రూ. 18,31,690/- | రూ. 45,792/- | 19.03.2024; 11:00 గం. |
| 7 | MW (SR)– జోగులాంబ గద్వాల్ జిల్లా, ఆలంపూర్, సంగమేశ్వర టెంపుల్ గార్డెన్ యొక్క ఎన్విరాన్‌మెంటల్ డెవలప్‌మెంట్– పని నిర్వహణ. టెండరు ఐడి :2024_ASI_797996_1 | రూ. 41,39,918/- | రూ. 1,03,498/- | 19.03.2024; 11:00 గం. |

టెండర్ యొక్క మరింత సమాచారం/సవివరమైన సమాచారం కొరకు **https://eprocure.gov.in /eprocure/app** మరియు **www.asi.nic.in** దర్శించండి.
పై ప్రకటనకు ఏదేని సవరణ/అనుబంధం జారీ చేయబడినచో, అది **https://eprocure.gov.in/eprocure/app**లో మాత్రమే ప్రచురించబడును.
సం/– **సూపరింటెండింగ్ ఆర్కియోలజిస్ట్, ASI, హైదరాబాద్ సర్కిల్**